ఆకాశవాణి : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.03.2024 సమయం: 18.00 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్ నాయకురాలు, శాసనమండలి సభ్యురాలు కవితకు ఢిల్లీ కోర్టు వచ్చే నెల 9వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అనంతరం ఆమెను తీహార్ జైలుకు తరలించారు.
2. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకుల అనాలోచిత నిర్ణయాలవల్లే రాష్ట్రంలో నేడు దుర్భర పరిస్థితి నెలకొందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.
4. సీ విజిల్ యాప్ ద్వారా భారత ఎన్నికల సంఘం – ఎన్నికల ప్రక్రియపై నిఘా ఉంచింది.

---------

**KAVITHA**

ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి ప్రస్తుతం ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కస్టడీలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, శాసనమండలి సభ్యురాలు కవితకు ఢిల్లీ కోర్టు ఈరోజు వచ్చే నెల 9వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా కవిత దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్ పై విచారణను వచ్చే నెల 1వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. కుమారుడి పరీక్షల నేపథ్యంలో కవిత న్యాయవాది న్యాయస్థానాన్ని మధ్యంతర బెయిల్ కోరారు. కాగా కవితను తదుపరి కస్టడీలో విచారించాల్సిన అవసరం లేదని ఈడీ న్యాయస్థానానికి తెల్పింది.

ఈ కేసులో కస్టడీ ముగియడంతో కవితను ఈడీ కోర్టులో హాజరు పరిచింది. కవితను కస్టడీలో విచారించేందుకు ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా గతంలో అనుమతించారు. న్యాయస్థానంలో ప్రవేశించేముందు కవిత మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ – ఇది చట్టవిరుద్ధమైన కేసుగా పేర్కొన్నారుఅనంతరం కవితను తీహార్ జైలుకు తరలించారు.

**NSD**

జూపల్లి

బీఆర్ఎస్ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్లే రాష్ట్రంలో నేడు దుర్భర పరిస్థితి నెలకొందని రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. .రైతు సమస్యలు, నీటి పారుదల ప్రాజెక్టుపై గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై చర్చించడానికి బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సిద్ధమేనా అని కృష్ణారావు సవాల్ విసిరారు. గాంధీ భవన్ లో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ - అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, నివేదిక రాగానే రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లిస్తామని, తెలిపారు. వచ్చే వాన కాలం సీజన్ నుంచి పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.పంట నష్ట పరిహారం ఇవ్వకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తామన్న హరీష్ రావు వ్యాఖ్యలను ఆయన ఖండించారు. గత పదేళ్లలో రాష్ట్ర ఖజానాను బీఆర్ఎస్ నాయకులు ముట్టడించారని ఇప్పుడు చేసేదేం లేక సచివాలయం ముట్టడిస్తామని అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

- పిఎన్

**KISHAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని కేంద్ర మంత్రి, తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. అంబర్ పేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని నల్లకుంట ప్రాంతంలో ఆయనీరోజు పర్యటించారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ

నియోజకవర్గ ప్రచారాన్ని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఆయన పర్యటన సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీలలో ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి 2019 లో 302 స్థానాలతో గెలిచిందని, ఆర్టికల్ 370 రద్దు, అసంఖ్యాకమైన సంస్కరణల కారణంగా ప్రజలు ప్రధానమంత్రి నరేంద్రమోదీని గెలిపించుకోవాలని ఇప్పటికే సిద్ధమయ్యారని అన్నారు.  కులమతాలకు అతీతంగా మోడీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు.

**PN**

**ERRABELLI**

తనపై వచ్చిన భూఆక్రమణలకు సంబంధించిన ఆరోపణలు, నమోదు చేసిన కేసులు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. తప్పుడు కేసుల్లో తనను అనవసరంగా ఇరికించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త శరణ్ చౌదరి, ఆగస్టు 2023లో తనను అక్రమంగా నిర్బంధించి, హింసించి డబ్బు డిమాండ్ చేశారని మాజీమంత్రి దయాకరరావు, మాజీ టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధాకృష్ణారావు, హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావులకు వ్యతిరేకంగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి శ్రోతలకు తెలిసిందే. తన 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో తాను నిజాయితీగానే ఉన్నానని తెలంగాణ భవన్ లో ఈరోజు దయాకరరావు మీడియా ప్రతినిధులతో అన్నారు. శరణ్ చౌదరి చాలామంది ప్రవాస భారతీయుల నుంచి తప్పుడు వాగ్దానాలతో నగదు తీసుకుని వారిని మోసం చేశారని దయాకరావు ఆరోపించారు.

**PN**

**CERTIFICATE**

రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలికి చెందిన ఔషధ నియంత్రణ పరిశోధనాశాలకు నేషనల్ అక్రిడెషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబరేషన్ లేబరొటరీస్ - NABL సర్టిఫికేట్ ఆఫ్ అక్రిడిషన్

గుర్తింపు ధృవపత్రాన్ని జారీ చేసింది. NABL తనిఖీ బృందం నిర్వహించిన సమగ్ర ఆడిట్ తర్వాత ఈ ధృవపత్రాన్ని అందజేశారు. ISO / IEC 17025 : 2017లో పేర్కొన్న కఠినమైన ప్రమాణాలను ఈ ప్రయోగశాల పాటిస్తుందని అధికారికంగా ఈ ధృవపత్రాన్ని జారీ చేశారు. ఈ సంవత్సరం మార్చి 20వ తేదీ నుంచి 2026 మార్చి 19 వరకు ఈ ధృవపత్రం చెల్లుబాటులో ఉంటుందని NABL విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

**PN**

**ఫోన్ టాపింగ్**

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి  ఉన్నతస్థాయి దర్యాప్తు జరపించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి రాష్ట్ర bjp అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో బీఆర్ఎస్ పాలనలో ఉన్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఈ రోజు విలేకరుల తో మాట్లాడుతూ, కేంద్ర మంత్రి.... తమ  పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఆఫీసు సిబ్బంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలు బయటపడుతున్నాయని ఆరోపించారు. దీనిపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేసారు.

PN

**మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి..**

**రాబోయే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది మొదటి విడుత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు.  జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈరోజు ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ లోక్ సభ ఎన్నికలు 2024 పోలింగ్ సిబ్బంది మొదటి విడత  ర్యాండమైజెషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.**

**పిటిసి సిద్దిపేట**

**రాజన్న  సిరిసిల్ల  ఎన్నికల నిర్వహణ**

రాజన్న  సిరిసిల్ల  జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్  జిల్లా ఎన్నికల అధికారి  అనురాగ్ జయంతి అన్నారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

**EC – CVIGIL APP :**

సీ విజల్ యాప్ ద్వారా భారత ఎన్నికల సంఘం - ఎన్నికల ప్రక్రియపై నిఘా ఉంచింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పరిష్కారాలు, నమోదు నివేదించడం లాంటి అన్ని వ్యవహారాలు ఈ యాప్ లో నిర్వహించవచ్చు.  ఈ యాప్ ను ఉపయోగించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఫోటోలను, వీడియోలను సేకరించడం ద్వారా ఆన్ లైన్ లో ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఓటర్ల చేతిలో ఈ సీ విజిల్ యాప్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఒక ప్రభావవంతమైన పరికరం కానుంది. దీనిని ఉపయోగించి పౌరులు ఎన్నికల నియమావళి వ్యయాలకు సంబంధించిన ఉల్లంఘనలు నమోదు చేయవచ్చు. ఇందులో నమోదు చేసిన ఉల్లంఘనలపై 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటామని ప్రధాన ఎన్నికల కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ యాప్ ను ఉపయోగించి రాజకీయ దుష్ప్రవర్తన లాంటి సంఘటనలను నిమిషాల వ్యవధిలోనే రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయానికి వెళ్ళకుండానే నివేదించవచ్చని తెలిపారు.

**NSD**

**పెద్దపల్లి జిల్లా న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.పెద్దపల్లి

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.

**పిటిసి, కరీంనగర్ జిల్లా**

**ఎన్నికల విధులు**

లోక్ సభ ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సిరిసిల్ల ఏఆర్ఓ (అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్), అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా  ఏఆర్ఓ పరిధిలోని సెక్టార్, పోలీస్ ఆఫీసర్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఈరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెక్టార్, పోలీస్ ఆఫీసర్స్ తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను బీఎల్ఓ లేదా గ్రామ ప్రత్యేక అధికారులతో కలిసి వెంటనే సందర్శించాలని సూచించారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

**రామగుండం**

రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని లైసెన్సు కలిగిన తుపాకులను వెంటనే సరెండర్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశాలు జారీచేశారు. పార్లమెంట్ ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం, కమిషనరేట్ పరిధిలో నివసిస్తూ, లైసెన్సు తుపాకులు కలిగి ఉన్నవారంతా సమీపంలోని పోలీసుస్టేషన్లో డిపాజిట్ చేయాలని కమిషనర్ ఒక్క ప్రకటనలో కోరారు.

**పిటిసి, మంచిర్యాల జిల్లా.**